హస్త కళా ప్రదర్శన ప్రారంభం



హస్త కళా ప్రదర్శన ప్రారంభిస్తున్న గుర్తింపు కె.ఎస్.ఎన్. రావు

ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్ సెక్టార్‌-5 డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాక్షేత్రంలో హస్త కళా ప్రదర్శన ప్రారంభమైంది. శ్రీసాయి దుర్గా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షుడు కె.ఎస్.ఎన్. రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హస్త కళలను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జనవరి 23 వరకు కొనసాగనున్న ప్రదర్శనను ఉక్కు నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కళాక్షేత్రం కార్యదర్శి డొక్క నర్సింగరావు, ఎం. త్రినాథ్, వి.ఎస్. వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ నర్సింహపాత్రుడు తదితరులు

పెదగంట్యాడ : జీవీఎంసీ 65వ వార్డు పరిధిలోని రాజీవ్‌మార్గ్‌లో వేంచేసిన సత్తెమ్మతల్లి ఆలయ కమిటీ ప్రతినిధులు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్, దొడ్డి రమణ, మద్దాల అప్పారావు, శ్రీనివాసరావు, సూరిశెట్టి శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్న వేంకటేశ్వరునికి లక్ష చామంతుల పుష్పార్చన



చామంతుల పుష్పార్చనలో ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారు

అక్కిరెడ్డిపాలెం : ధనుర్మాసోత్సవాల్లో భాగంగా భెల్ సిగ్నల్ పాయింట్ వద్ద గల ప్రసన్న వేంకటేశ్వరునికి లక్ష చామంతుల పుష్పార్చన నిర్వహించారు. 108 మంది మహిళలు పుష్పార్చనలో పాల్గొన్నారు.

పరిసర ప్రాంతాల భక్తులు ఆలయానికి చేరుకుని పూజలను తిలకించారు. ఆలయ ఈవో జగన్నాథం, పాలక మండలి సభ్యుడు బొడ్డేటి అచ్చిలినాయుడు, ఎక్స్ అఫిషియో మెంబర్ నారాయణాచార్యులు, అర్చకులు లక్ష్మణాచార్యులు పాల్గొన్నారు.

నూకాంబిక ఆలయ నిర్మాణానికి విరాళం



ఆలయ కమిటీ ప్రతినిధులకు విరాళం అందజేస్తున్న నర్సింగరావు

పెదగంట్యాడ : జీవీఎంసీ 74వ వార్డు పరిధిలోని దల్లి వానిపాలెంలో కొత్తగా నిర్మిస్తున్న నూకాంబిక అమ్మవారి ఆలయానికి బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు ఆదివారం రూ.20 వేలు విరాళం ఆలయ కమిటీ అధ్యక్షుడు గొందేశి సత్యారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్కరాజు సోంబాబు, దల్లి పైడికొండ, అప్పారావు, భారతి, సూర్యనారాయణ, ఆనంద్, రమణ, వరలక్ష్మి, సౌజన్య పాల్గొన్నారు.

ఉక్కు ఉద్యమం మరో మైలురాయి



కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి రాజశేఖర్

కూర్మన్నపాలెం : ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద నిర్వహిస్తున్న 1053వ రోజు ఉక్కు రిలే నిరాహార దీక్షల్లో ఐఎన్‌టీయూసీ నాయకులతో పాటు సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులు, ఉక్కు నిర్వాసితులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఉక్కు ఉద్యమం మరో మైలురాయి అన్నారు. కార్మికులకు అన్యాయం చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తే కార్మికుల భవిష్యత్తు ఏమిటని ప్రశ్నించారు. పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి విశేష పూజలు

డాబాగార్డెన్స్ : మార్గశిర మాసోత్సవాల 18వ రోజు ఆదివారం కనకమహాలక్ష్మి అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం 5 నుంచి 6 గంటల వరకు పంచామృతాభిషేకం, అమ్మవారికి సహస్ర నామార్చన, 6 నుంచి 11 గంటల వరకు సర్వదర్శనం, 11.30 నుంచి 12 గంటల వరకు అమ్మవారికి పంచామృతాభిషేకం, మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 5.30 గంట ల వరకు సర్వదర్శనం, 6 నుంచి 7 గంటల వరకు విశేష పంచామృతాభిషేకం, అష్టోత్తర నామార్చన పూజ, క్షీరాభిషేక సేవ నిర్వహించారు.

పలువురు ఉభయ దాతలు పాల్గొన్నారు. ఆదివారం మధ్యాహ్నం జగన్నాథస్వామి ఆలయంలో 3 వేల మంది భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

శ్రీకృష్ణుడిగా అప్పన్న

సింహాచలం: సింహగిరిపై నిర్వహిస్తున్న రాపత్తు ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదోరోజు ఆదివారం శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి శ్రీకృష్ణుడి అలంకరణలో దర్శనమిచ్చారు. స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని శ్రీకృష్ణుడిగా అలంకరించి శ్రీదేవి,భూదేవి సమేతంగా ఒక పల్లకిలో .. ఆళ్వారులను మరో పలకిలో అదిష్ఠింపజేశారు. సాయంత్రం సింహగిరి మాడ వీధుల్లో ఘనంగా తిరువీధి నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ ప్రైవేట్ 10th, One Sitting Inter, B.A, Degree, PG, BBA, BCA, MBA, MCA, Diploma, B.Tech, M.Tech, D.Pharma, B.Pharma, B.SC (Arg), B.SC (Nursing), BEd, BL, Ph.D Eligible for All Govt Jobs, Futhier Studies and Abroad. Ph : 83417 74299 [V- 796960]

■ **Single Sitting :** 10th, 12th, BA, B.Com, B.Sc, MA, MCom, MSc, MBA, BBA, BCA BTECH, DIPLOMA, AGRICULTURE, PHARMACY, NURSING (for drop outs/ Backlogs) from UGC recognised Universities CALL : 73383 76874 [R-221]

Real Estate

FLAT FOR SALE

■ **Chinamushidiwada Near BRTS Road, VUDA E/Facing 4 B/R Car Parking Duplex House 71 Sqyds Direct Party Only. Ph : 98660 54305** [V- 2329]

PLOT FOR SALE

■ విశాఖపట్నం ఆర్థిక రాజధానిలో VMRDA Approved Plots for Sale 200 feet Road Facing Atchutapuram Yelamanchili Road Facingలో కమర్షియల్ Plots for Sale 1275 Sqyds 200 Feet Road Facing. 86397 65271 [V-2328]

■ **న్యూ ఇయర్ ఆఫర్ Reg ఫ్రీ. GVMC** పరిధిలో 5 లక్షలకే 111 గజాలు ఇల్లు కట్టుకొనేలా 150 బిట్లు, **EMI** కలదు. ఫోన్ : 80196 24319 [V-796965]

■ **For Sale : 361 Sq yards Plot** at Dharmapuri Venkateshwara Nagar **Layout Plot No:15 Vizianagaram. Cont : 94938 87644, 94904 59019** [V- 2307]

Services

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11342]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 797105]

SEPTIC TANK CLEAN

■ బాలాజీ GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 27171 [V-2332]

Wanted

■ రెడీమేడ్‌షాపులో పనిచేయుటకు సేల్స్ స్టాఫ్ కావలెను. లేడీస్‌కు జీ : 9,000/- + కమీషన్ + 4 రోజులు = 11,000/-. జెంట్స్ జీ : 10,000/- + కమీషన్ + 4 రోజులు = 12,000/-. పవన్ షోరూమ్, 5th లైన్, ద్వారకానగర్, వైజాగ్-16. ఫోన్: 94408 02452, 94406 02456 [V-1355]

■ రుషికొండ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ : 8 గం॥ & 12 గం॥. మంచి జీతం, PF, ESI కలదు. ఫోన్: 89191 48706, 95052 04279, 99633 72650 [V-36512]

■ మేనేజర్స్ (M/F) కావలెను. అర్హత : MBA, MCA & Degree. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్: 99491 29054, 93474 73257 [V-1909]

NAME CHANGE

RAMBILLI GOWRI NAGA VENKATA SATYA VASAVI YESESHWINI (Old Name) D/o. Rambilli Buchi Bhaskara Kumar, Hindu, resident at D.No.25-8-186, M.G. Road, Visakhapatnam-1 Andhra Pradesh, India have changed my name to RAMBILLI VASAVI YESESHWINI (New Name) for all purposes

■ సెక్యూరిటీగార్డులు (స్త్రీ/పు) కావలెను : 20 రోజులు జగదాంబ / గోపాలపట్నం / గాజువాక ఏరియాల్లో పనిచేయుటకు. రోజుకి రూ॥ 500/-. సంప్ర : 81795 52684, 63007 25191 [V-2940]

■ భాష్యం ఫార్మసీ నందు పనిచేయుటకు మినిమం 5సంవత్సరాలు(తప్పనిసరి) మెడికల్ షాప్ అనుభవం కల ఫార్మసిస్టులు కావలెను. వర్క్ లోకేషన్: విశాఖపట్నం సిటీ. 9440079424 [G-8416]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను,పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను.ఫ్రీవసతి+భోజనం జీ.18K ఫోన్: 9640258899/9640468899. [HA-1041]

www.sakshi.com

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సందడిగా నూతన సంవత్సర వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

పెదగంట్యాడ : కొత్త సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆకాంక్షించారు. స్థానిక బీసీ రోడ్డులోని టీఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి, మార్టుపూడి పరదేశి, కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్, మస్తానప్ప, గొందేశి మహేశ్వరరెడ్డి, రాజాన వెంకటరావు, ధర్మాల శ్రీను, గొందేశి శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

నడుపూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

నడుపూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొడ్డు కృష్ణారావు, కార్యదర్శి కులుకూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నడుపూరులో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఐఎన్‌టీయూసీ ఆత్మీయ సమ్మేళనం

ఐఎన్‌టీయూసీ ఆత్మీయ సమ్మేళనాన్ని నడుపూరులో మంత్రి శంకర నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన గొంప రామారావు, సియ్యాద్రి అప్పలరాజులను ఇంటక్ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ సత్కరించారు.

ఉత్సాహంగా వాక్‌థాన్



వాక్‌థాన్‌లో పాల్గొన్న సీఐ శ్రీనివాసరావు, యువత

ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లో ఆదివారం 5 కిలోమీటర్ల వాక్‌థాన్ ఉత్సాహంగా జరిగింది. స్టీల్ రన్నర్స్ ఆధ్వర్యంలో 'సేఫ్ డ్రైవ్ – సేవ్ ది లైఫ్' నినాదంతో ఏర్పాటు చేసిన పరుగును స్టీల్‌ప్లాంట్ సీఐ వి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా ప్రారంభించారు. యువత ముందుండి ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తెలుగు తల్లి కూడలి నుంచి కూర్మన్నపాలెం ఆర్చి వరకు వెళ్లి వెనక్కి వచ్చేలా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సీఐ కూడా పాల్గొన్నారు. కార్యక్రమంలో కూర్మన్నపాలెం, వడ్లపూడి, అగనంపూడి, సీఐఎస్ఎఫ్, టౌన్‌షిప్‌కు చెందిన ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

గోపాలపట్నం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా వలంటీర్లు పని చేయాలని జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు, వైఎస్సార్ సీపీ క్లస్టర్ అధ్యక్షుడు బెహరా భాస్కరరావు అన్నారు. జీవీఎంసీ 91, 92 వార్డుల పరిధిలో కొత్తగా నియమితులైన వలంటీర్లు ఆదివారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో ఆట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు తీసుకు వెళ్లాలని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలని సూచించారు.